
సెక్రటేరియల్ ఎబిలిటీ- 1985

సూచన : 1 నుంచి 10 ప్రశ్నలవరకు ప్రతీ ప్రశ్నలోనూ నాలుగు బొమ్మలు ఉంటాయి. వాటి క్రమాన్ని అనుసరించి ఐదో బొమ్మని సమాధానంగా గుర్తించండి.

1.



సమాధాన బొమ్మలు



(1) (2) (3) (4)

2.




సమాధాన బొమ్మలు



(1) (2) (3) (4)

3.



సమాధాన బొమ్మలు



(1) (2) (3) (4)

4.




సమాధాన బొమ్మలు




(1) (2) (3) (4)

5.



సమాధాన బొమ్మలు



(1) (2) (3) (4)

6.




సమాధాన బొమ్మలు




(1) (2) (3) (4)

7.



సమాధాన బొమ్మలు



(1) (2) (3) (4)

8.




సమాధాన బొమ్మలు




(1) (2) (3) (4)

9.




సమాధాన బొమ్మలు




(1) (2) (3) (4)

10.



సమాధాన బొమ్మలు



(1) (2) (3) (4)

సూచన : 11 నుంచి 20 ప్రశ్నలకు కింద ఇచ్చిన సమాధానాల నుంచి సరైన సమాధానాల్ని గుర్తించి వాటిని సమాధాన పత్రంపై గుర్తించండి?

11. ఈ కింది అక్షరాల తరువాత వచ్చే అక్షరం ఏది?

A, C, F, J

1) O 2) P 3) R 4) S

12. కింది వాటిలో సరైన అక్షర క్రమంలో(Spelling) ఉన్న పదం?

1) Competition 2) Campatetion 3) Competation 4) Competasion

13. **కింది వాటిలో భిన్నమైనది?**

1) వంగ 2) బెండ 3) మిరప 4) మల్లె

14. **ఈ కింది వాటిలో భిన్నమైనది?**

1) బెంగళూరు 2) మైసూర్ 3) గుల్బర్గా 4) హైదరాబాద్

15. **శుక్రుడు : గ్రహం : : చంద్రుడు**

1) నక్షత్రం 2) గ్రహం 3) ఉపగ్రహం 4) దేవుడు

16. **125 : 225 : : 16 : ?**

1) 220 2) 256 3) 320 4) 450

17. **సంపాదకుడు : పత్రిక : కవి : ?**

1) నవల 2) పద్యం 3) గద్యం 4) కావ్యం

18. **4, 6, 8, 10, 12, 14, ...**

1) 15 2) 16 3) 18 4) 20

19. **58, 52, 47, 43, 40, 38, ... ?**

1) 37 2) 36 3) 34 4) 46

20. **2, 4, 8, 32, 256....?**

1) 7192 2) 8194 3) 8196 4) 8192

సూచన : 21 నుంచి 30 ప్రశ్నలకు సరైన జవాబు గుర్తించండి.

21. **సముద్రం నీలంగా కన్పించడానికి కారణం?**

1) ఆకాశం నుంచి వచ్చే కాంతి కిరణాలు నీటిపై విక్షేపణం చెందడం వల్ల

2) సముద్రం నీరు నల్లగా ఉంటుంది.

3) సముద్రం కృష్ణానది కలవడం వల్ల

4) ఇవి ఏవీ కావు

22. **రైల్వే పట్టాల జాయింట్ వద్ద ఖాళీ ఉంటుంది ఎందుకు?**

1) ఖాళీ లేకపోతే వేసవిలో పట్టాలు వ్యాకోచించి వంకరపోయి ప్రమాదాలు ఏర్పడతాయి

2) అది సంప్రదాయం

3) రైల్వే అధికారి ఆజ్ఞ

4) ఇవేవీ కావు

23. **ఉరుము మెరుపు ఒకేసారి జనించినా మొదట మెరుపు కనిపించి, తరువాత ఉరుము వినిపించడానికి కారణం**

1) అది భగవంతుని సృష్టి

2) రెండు ఒకేసారి వినిపించునేమో

3) ధ్వనివేగం కన్నా కాంతివేగం ఎక్కువ

4) ఇవేవీ కావు

24. **ఋతువులు ఎలా ఏర్పడతాయి?**

1) ప్రకృతి సిద్ధంగా 2) భూభ్రమణం వల్ల

3) భూ పరిభ్రమణం 4) ఇవి ఏవీ కావు

25. **నలుగురు వ్యక్తులు ఒకే ప్రదేశానికి వెళ్ళి రావడానికి 120 నిమిషాలు పడుతుంది. అయితే ఓ వ్యక్తి ఆ ప్రదేశానికి వెళ్ళి రావడానికి పట్టే సమయం?**

1) 30 ని।। 2) 120 ని।।

3) 160 ని।। 4) 150 ని।।

26. **నేటికి మూడు రోజుల క్రితం ఆదివారం అయితే నేడు ఏ వారం?**

1) బుధవారం 2) గురువారం 3) శుక్రవారం 4) శనివారం

27. **ఏ అంకెను అదే అంకెతో కూడితే 30 వస్తుంది?**

1) 26 2) 30 3) 15 4) 20

28. సముద్రపు నీటిలో ఓడలు తేలడానికి కారణం?

1) నీటి సాంద్రత ఎక్కువ

2) ఓడ బరువు తక్కువ

3) ఓడ తొలగించే నీటి పరిమాణ బరువుకన్నా ఓడ బరువు తక్కువ

4) ఇవేమీ కాదు

30. భూమి ఎటునుంచి ఎటు తిరుగుతుంది?

1) తూర్పు నుంచి పడమరకు

2) పడమర నుంచి తూర్పునకు

3) ఉత్తరం నుంచి దక్షిణంకు

4) దక్షిణం నుంచి ఉత్తరంకు

సూచన : ఇచ్చిన అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించి 31 నుంచి 35 వరకు ప్రశ్నలకు జవాబులు రాయండి.

రాము, శ్యామ్, సోము, శ్రీధర్, శ్రీనివాస్‌లు వీరందరూ స్నేహితులు.వారిలో

1. రాము,సోము ఇద్దరూ ఇంగ్లీష్, ఎకనామిక్స్‌లో దిట్టలు
2. శ్యామ్, సోము ఇద్దరూ ఇంగ్లీష్, జనరల్ స్టడీస్‌లో దిట్టలు
3. శ్రీనివాస్, శ్రీధర్‌లు లెక్కలు, సామాజిక శాస్త్రాల్లో దిట్టలు
4. శ్రీనివాస్ సామాజిక శాస్త్రం, ఎకనామిక్స్,లెక్కల్లో దిట్ట
5. శ్యామ్, శ్రీధర్‌లు లెక్కలు, జనరల్ స్టడీస్‌లో దిట్టలు

31. పై వాక్యాల ప్రకారం ఇంగ్లీషు, లెక్కలు, జనరల్ నాలెడ్జ్‌లో దిట్ట ?

1) రాము 2) శ్యామ్ 3) సోము 4) శ్రీధర్

32. ఇంగ్లీషు, ఎకనామిక్స్‌లో మేధావి అయి జనరల్ నాలెడ్జ్‌లోదిట్టకాని వ్యక్తి ?

1) రాము 2) శ్యామ్ 3) సోము 4) శ్రీనివాస్

33. లెక్కలు, జనరల్ నాలెడ్జ్‌లో, సామాజిక శాస్త్రంలోను దిట్ట?

1) శ్రీధర్ 2) శ్రీనివాస్ 3) సోము 4) శ్యామ్


34. ఇంగ్లీషు జనరల్ నాలెడ్జ్ ఎకనామిక్స్‌లో దిట్ట ఎవరు?

1) రాము 2) శ్యామ్ 3) సోము 4) శ్రీనివాస్

35. **లెక్కలు, ఎకనామిక్స్, సామాజిక శాస్త్రంలో దిట్ట ఎవరు?**

1) శ్రీనివాస్ 2) శ్యామ్ 3) రాము 4) శ్రీధర్

సూచన: కింద ఇచ్చిన బొమ్మను జాగ్రత్తగా పరిశీలించి 36 నుంచి 40 వరకు ఉన్న ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వండి. ఇందులో త్రిభుజం డాక్టర్లు, వృత్తం క్రీడాకారులు, దీర్ఘచతురస్రం కళాకారులను సూచిస్తాయి.



36. **ఎంతమంది డాక్టర్లు క్రీడాకారులు, కళాకారులు**

1) 4 2) 3 3) 8 4) 11

37. **ఎంతమంది కళాకారులు, క్రీడాకారులు**

1) 25 2) 30 3) 29 4) 22

38. **ఎంతమంది కళాకారులు, క్రీడాకారులుగాని, డాక్టర్లుకాని కాదు?**

1) 30 2) 25 3) 29 4) 22

39. **ఎంతమంది డాక్టర్లు క్రీడాకారులుగాని, కళాకారులుగాని కాదు**

1) 17 2) 8 3) 30 4) 25

40. **ఎంతమంది క్రీడాకారులు, కళాకారులుగాని, డాక్టర్లు**

1) 22 2) 25 3) 4 4) 3

సూచన : కింది గద్యభాగాన్ని చదివి, 41 నుండి 50 వరకు గల ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి?

భారతదేశం మొట్టమొదటి అణుశక్తి పరిశోధనను 1974 మే 18 వ తారీఖున రాజస్థాన్‌లో గావించింది. ఈ అణ్వస్త్ర పరీక్షానంతరం మన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అణ్వస్త్రాలను తయారుచేయడం మన ఉద్దేశ్యము కాదని, అణ్వస్త్రాలని ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. అణుశక్తి సంస్థానాధ్యక్షుడైన డాక్టర్ హెచ్. ఎస్. సేత్నా ఈ విషయాన్ని స్పష్టీకరించారు.

1974 మే 18 వ తేదీ మన చరిత్రలో మహత్తరమైన రోజు. ఆనాడు ఉదయం గం 8.05 ని।।లకు అణ్వస్త్ర పరిశోధన జరిగింది. అంటే ఆ సమయంలో పేలుడు జరిగింది. ఈ సంఘటనతో భారతదేశం ప్రపంచ అణుసంస్థలో సభ్యత్వాన్ని పొంది ఆరవస్థానాన్ని సంపాదించింది. అంతకు ముందే అమెరికా సంయుక్త రాష్ట్రాలు, సోవియట్ రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, చైనా అనే అయిదు దేశాలు సభ్యత్వాన్ని కలిగి ఉన్నాయి.

అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకే ఉపయోగించాలని భారతదేశం కాంక్షిస్తోంది. వాటితో మారణాయుధాలని తయారు చేయాలని మనదేశం ప్రయత్నించడంలేదు. భారత శాస్త్రవేత్తలు ఇతర దేశాల వారికేమాత్రం తీసిపోరనడానికి 74లో జరిగిన అణుశక్తి పరిశోధనయే కాక 75, 79, 80ల్లో జరిగిన ఆర్యభట్ట, భాస్కర, రోహిణి ప్రయోగాలు తెలియజేస్తున్నాయి.

అణుశక్తిని శోధించి శాంతియుత ప్రయోజనాల్ని సాధించి మనదేశం ఇంకా అభివృద్ధి చెందాలి. అణుశక్తి పరిశోధనల వల్ల అధిక ధనవ్యయం అయినా భవిష్యత్ ప్రయోజనాల్ని దృష్టిలో ఉంచుకొంటే ఈ ఖర్చు చేయడం సమంజసమే. పరిశోధనల్లో మరింత అభివృద్ధి సాధిస్తే దేశం అభివృద్ధి చెందినట్లే.

41. మనదేశం మొదటి అణుశక్తి పరిశోధన జరిపిన రాష్ట్రం?

1) ఆంధ్రప్రదేశ్ 2) కేరళ

3) ఢిల్లీ 4) రాజస్థాన్

42. 1974 మే 18న ఏం జరిగింది?

1) ఇందిరాగాంధీ మరణించెను

2) అణు పరీక్ష జరగలేదు

3) మొదటిసారిగా అణుశక్తి పరిశోధన జరిపెను

4) ఏమి జరగలేదు

43. డాక్టర్ సేత్నా ఎవరు?

1) ప్రధాని 2) మనిషి

3) అణుశక్తి సంస్థ అధ్యక్షుడు 4) డాక్టరు

44. 1974లో భారతదేశ ప్రధాని .....?

1) రాజీవ్ గాంధీ 2) ఇందిరాగాంధీ

3) నందా 4) లాల్‌బహదూర్ శాస్త్రి

45. వక్కాణించడం అంటే?

1) చెప్పు 2) విను 3) ధ్వనిచేయు 4) కొట్టు

46. మనదేశచరిత్రలో మహత్తరమైన రోజు?

1) 1947 జనవరి 15 2) 1947 ఆగస్టు 15

3) 1971 మే 16 4) 1974 మే 18

47. అణుశక్తి పరిశోధన జరిగిన పేలుడు పరిమాణం

1) 5 కిలో టన్నులు 2) 15 కిలో టన్నులు

3) 100 కిలో టన్నులు 4) ఒక టన్ను

48. అణు సంస్థలో కొత్తగా సభ్యత్వం పొందిన దేశం

1) రష్యా 2) అమెరికా 3) జపాన్ 4) భారతదేశం

49. అణుశక్తిని మనం

1) యుద్ధానికి వాడతాం 2) దేనికైనా వాడతాం

3) శాంతియుత ప్రయోజనాలకే వాడతాం 4) ఆయుధాలుగా ఉపయోగిస్తాం

50. మనదేశం ప్రయోగించిన అణు యంత్రం?

1) విమానం 2) రోహిణి 3) రాకెట్ 4) విజయ

సూచన : ఈ కింది గద్యభాగాన్ని చదివి 51 నుంచి 60 వరకు ఉన్న ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి.

కవుల కళ్ళకి ఉన్న విలక్షణమైన శక్తి వల్లనే కొత్త ధర్మాలు, కొత్త సత్యాలూ రచనలలో మనకి కనిపిస్తాయి. సమాజంలో మనుషులకి డబ్బునుబట్టి, పదవిని బట్టి తరచూ ఆదరణ దొరుకుతుంది. సమాజ దృష్టిలో మనుషులంతా మంచివాళ్ళగానో, చెడ్డవాళ్ళగానో విభజన చెందుతారు. మంచికి చెడ్డకి మధ్య కంచు గోడలున్నాయి లోకంలో. ఐతే కవిదృష్టి మాత్రం చెడులో దాగిన మంచికోసం పాపకూపంలో వికసించే పంకజాల కోసం తరచి చూస్తుంది. మానవ ప్రకృతి మంచి చెడులు కలనేత చీరగా కవి కళ్ళకి గోచరిస్తుంది. ఈ సత్యాన్నిగ్రహించడం వల్లనే ఎందరో ప్రసిద్ధ రచయితలు సమాజ దృష్టిలో పతితులుగా, నీచులుగా కనిపించే వాళ్ళని నాయికా నాయకులుగా స్వీకరిస్తారు. ప్రఖ్యాత రష్యన్ నవలా రచయిత నేరం – శిక్ష అనే నవలలో రాస్కల్నికోవ్ అనే హంతకుణ్ణి నాయకుడిగా, సోవ్యా అనే పతితని నాయికగా స్వీకరించి మానవత్వంలోని అగాధ సత్యాలని ఆవిష్కరించారు. శరత్‌బాబు

చరిత్రహీనుల్లో మరుగుపడిన మానవత్వ మహాత్యాన్ని ప్రతిభావంతంగా ప్రకటించాడు. వదినగారితో సవతి తల్లిలో మాతృహృదయాన్ని వేశ్య చంద్రముఖిలో అపారమైన హృదయ వైశాల్యాన్ని శరత్‌బాబు ఆశ్చర్యకరంగా నిరూపించాడు. కటిక గుండెల కాబూలీవాలాలో దాగిన వాత్సల్యాపేక్షల ప్రవృత్తిని రవీంద్రుడు మన హృదయాల మీద చెదరిపోకుండా ముద్రించాడు. విశాల మానవ దృష్టిని సంపాదించిన కవుల సాంఘిక ధర్మాలతోనూ నైతిక సూత్రాలతోనూ మనుషుల విలువలు నిర్ణయించారు.

51. విలక్షణమైన శక్తి వేటికి ఉన్నది?

1) కవులకి 2) కళ్ళకి 3) కవుల కళ్ళకి 4) కాళ్ళకి

52. మంచికి చెడ్డకి మధ్య.....

1) బేధాలు లేవు 2) తేడాలేదు 3) కంచుగోడలున్నాయి 4) అంతరం లేదు

53. సమాజంలో ఆదరణ దేనిని బట్టి దొరుకుతుంది?

1) డబ్బునుబట్టి 2) ఉద్యోగాన్ని బట్టి
3) తండ్రినిబట్టి 4) డబ్బునిబట్టి, పదవిని బట్టి

54. మానవ ప్రకృతి ఎటువంటిది

1) మంచి చెడుల కలయికతో కూడినది
2) మంచిది 3) చెడుది
4) విపరీతమైనది

55. ప్రసిద్ధ రచయితలు గ్రంథాలలో నాయికా నాయకులెవరు?

1) అగ్రివర్ణాల వారు 2) పతితులు, నీచులు
3) మంచివారు 4) రాజు

56. నేరం–శిక్ష ఏ భాషకు చెందినది

1) తెలుగు 2) ఆంగ్లము 3) జర్మనీ 4) రష్యన్

57. రాస్కల్నికోవ్ ఎవరు?

1) హంతకుడు 2) నాయిక 3) మంచివాడు 4) రాజు

58. నేరము–శిక్ష నాయిక ఎవరు?

1) రాస్కల్నికోవ్ 2) సోవ్యా 3) శరత్ 4) కవి

59. చరిత్రహీనులు రచించినదెవరు?

1) రష్యన్ రచయితలు 2) శ్రీ శ్రీ

3) శరత్ బాబు 4) కవి

60. చంద్రముఖి ఎవరు?

1) నాయిక 2) వేశ్య 3) తల్లి 4) వదిన

సూచన : కింద ఇచ్చిన వాక్యాలను చదివి అవి ఏ క్రమంలో ఉంటే అర్థవంతంగా గద్యభాగం అవుతుందో గమనించి 61 నుంచి 80 వరకు ఉన్న ప్రశ్నలను సమాధానాల్ని గుర్తించండి.

61. 1. అడవులు బాగా వృద్ధి చెందే తావుల్లోనే అడవుల పెంపకాన్ని చేపట్టాల్సిఉంటుంది.

2. అడవుల పెంపకం భౌతిక పర్యావరణ పరిస్థితుల మీద ఆధారపడి ఉంటుంది.

3. వ్యవసాయం మాదిరిగా అడవుల పెంపకం కూడా ఒక ప్రాథమిక కార్యకలాపమే.

4. ఈ సరుకుల్లో కలప, వంట చెరకులతో పాటు, వెదురు,జిగురువంటి ఉత్పత్తులూ చాలా ముఖ్యమైనవి

5. ఆర్థికపరంగా అడవులు చాలా విలువయిన సరుకులను సమకూరుస్తాయి,

i) 4, 5, 1, 2, 3 ii) 3, 2, 1, 5, 4

iii) 5, 4, 3, 2, 1 iv) 1,2, 3, 4, 5

62. 1. భారతదేశంలో స్త్రీ పురుష నిష్పత్తి సమానంగా లేదు.

2. అంటే స్త్రీల కంటే పురుషులే ఎక్కువగా ఉన్నారు

3. కేరళరాష్ట్రంలో మాత్రం ప్రతి వెయ్యిమంది పురుషులకూ 1040 మంది స్త్రీలున్నారు.

4. ప్రస్తుతం తల్లిదండ్రులు ఆడపిల్లలను పెనుభారంగా భావించడం వల్ల ఈ పరిస్థితి మరింత విషమిస్తుంది.

i) 1, 2, 4, 5, 3 ii) 5, 3, 4, 2, 1

iii) 3, 5, 4, 2, 1 iv) 1, 2, 4, 3, 5

63. 1. అక్షరాస్యతా రేటు స్త్రీలలో కంటే పురుషులలో ఎక్కువగా ఉంది.

2. రాష్ట్రాలవారీగా చూస్తే కేరళలో అక్షరాస్యతా రేటు అత్యధికంగా ఉంది.

3. 1991 జనాభా లెక్కల ప్రకారం దేశంలో సగటు అక్షరాస్యతా రేటు 52.11 శాతంగా ఉంది

4. స్త్రీలలో ఈ రేటు 39.42 శాతం మాత్రమే కాగా పురుషులలో 63.86 శాతంగా ఉంది

5. జనాభాకు సంబంధించిన మరో ప్రముఖ లక్షణం అక్షరాస్యతా రేటు

i) 2, 4, 1, 3, 5 ii) 3, 1, 4, 2, 5
iii) 5, 4, 3, 2, 1 iv) 5, 3, 1, 4, 2

64. 1. లక్షకు మించిన జనాభా ఉన్న పట్టణ ప్రాంతాలను నగరాలంటారు.

2. ఈ లెక్కన 1991 జనాభా లెక్కల ప్రకారం దేశంలో 22 మహానగరాలున్నాయి.

3. లక్ష జనాభాకు తక్కువున్న జనావాసాలను పట్టణాలంటారు

4. పది లక్షలకు మించిన జనాభా ఉన్న నగరాలను మహానగరాలంటారు.

5. వీటిలో కలకత్తా, బొంబాయి, ఢిల్లీ, మద్రాసు, బెంగళూరు, హైదరాబాదు నగరాలు ముఖ్యమైనవి.

i) 3, 1, 5, 2, 4 ii) 3, 1, 4, 2, 5
iii) 1, 3, 2, 5, 4 iv) 5, 2, 1, 3, 4

65. 1. మానవునికి ఉపకారం చేసే సూక్ష్మజీవుల్లో ఓ రకమయిన శిలీంద్రాలలో పెనిసిల్లియమ్ ఒకటి

2. సూక్ష్మజీవులు పరిమాణంలో చిన్నవైనప్పటికి మానవజాతి విషయంలో వాటి ప్రాముఖ్యత ఎంతో ఉంది.

3. ఈ యాంటియాటిక్ వ్యాధి కారక బ్యాక్టీరియమ్‌లను నాశనం చేసి మానవుడికి ఆరోగ్యం కలిగిస్తుంది.

4. దీని నుంచే పెన్సిలిన్ అను యాంటిబయోటిక్ తయారుచేస్తారు

5. ఈ సూక్ష్మజీవుల్లో మానవ జాతికి ఉపకారం చేసేవి, అపకారం చేసేవీ ఉన్నాయి

i) 2, 5, 1, 4, 3 ii) 3, 4, 2, 1, 5
iii) 5, 3, 2, 4, 1 iv) 1, 4, 3, 2, 5

66. 1. చిన్నపిల్లలు తప్పనిసరిగా ఈ టీకాలు చేయించుకోవాలి.

2. ఇలా తయారుచేసిన టీకాలను రోగనిరోధక చర్యగా మానవుల దేహాలలోకి ఎక్కిస్తారు.

3. ఈ టీకాలకు సజీవ, నిర్జీవ సూక్ష్మజీవుల నుంచి కానీ వాటి ఉత్పాదితాల నుంచి కానీ తయారుచేయడం జరుగుతుంది.

4. దీనివల్ల వారికి రోగనిరోధక శక్తి ఎక్కువవుతుంది.

5. ప్రయోగశాలల్లో శాస్త్రజ్ఞులు అనేక ప్రయోగాలు చేసి టీకాలను తయారుచేస్తారు

i) 3, 1, 2, 4, 5 ii) 5, 3, 2, 4, 1
iii) 4, 5, 1, 3, 2 iv) 5, 4, 2, 3, 1

67. 1. వారి కృషి కొంతవరకూ ఫలించినట్లుగా కనిపిస్తున్నప్పటికీ ఇంకా పూర్తిగా సఫలం కాలేదు.
2. భారతదేశంలో ప్రాచీన కాలం నుంచీ కుల వ్యవస్థ పాతుకుపోయి ఉంది.
3. సమాజానికి ప్రమాదకరమైన ఈ కుల వ్యవస్థను రూపుమాపాలని ఆధునిక కాలంలో ఎందరో సంఘ సంస్కర్తలు కృషిచేశారు
4. మొదట్లో ఇది ఎందుకు ప్రారంభమైనా, ఎలా ప్రారంభమైనా తరువాత వెర్రితలలు వేస్తూ వచ్చింది.
5. ఈ కులవ్యవస్థ నిర్మూలనకు సంస్కర్తలు, ప్రజలు, ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేయాలి.

i) 4, 2, 1, 5, 3 ii) 3, 4, 5, 2, 1
iii) 4, 2, 3, 5, 1 iv) 2, 4, 3, 1, 5

68. 1. ఇది చాలా మందిని తప్పుదారి పట్టిస్తుంది
2. అయితే మతపరమైన దాడుల రూపంలోగానీ మరో రకమైన హింస రూపంలోగానీ ప్రదర్శితం కావడానికి ముందు మతభావన విస్తరిస్తూ ఉంటుంది.
3. హింసాయుత సంఘటనలు లేనప్పుడు మతతత్వం అదుపులో ఉందని చాలామంది సంతృప్తి పడుతూ ఉంటారు.
4. ముందుగా మత భావన విస్తరించకుండా మత పరమైన హింస సంభవించడమనేది వాస్తవం
5. కాని వాస్తవానికి హింసాయుత సంఘటనలు లేని కాలం మతభావం విస్తరిస్తున్న కాలం అని చెప్పవలసి ఉంటుంది.

i) 1, 2, 4, 5, 3 ii) 3, 5, 1, 4, 2
iii) 4, 2, 1, 3, 5 iv) 2, 4, 1, 3, 5

69. 1.ప్రజలూ ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలూ కలిసికట్టుగా కృషిచేసినప్పుడే అది సాధ్య మవుతుంది.
2. మతతత్వాన్ని వ్యాపింపజేసే వారికి సైతం ఓ దశలో దానిపై అదుపు ఉండదు.
3. మారణహోమాన్ని సృష్టించే ఈ మతత్వాన్ని రూపుమాపాలి
4. అంటే ఓసారి మతభావనలు సమాజంలో వ్యాపించడం జరిగితే తరువాత వాటంతటవే విస్తరిస్తాయి.
5. ఇది ఎలా అంటే, ఒకసారి నిప్పును రాజేస్తే ఆ తరువాత రాజేసిన వారికి సైతం దానిమీద అదుపుండదన్నట్లు

i) 3, 4, 5, 1, 2 ii) 2, 1, 5, 3, 4
iii) 2, 4, 5, 3, 1 iv) 5, 4, 2, 3, 1

70. 1. కాబట్టి సహజంగానే అలాంటి ప్రాంతాలు ఆమా నాయకులకు ఓట్ల సమయంలో బాగానే తోడ్పడతాయి.

2. ఖాళీగా ఉన్న భూములను ఆక్రమించి, తాత్కాలికంగా గుడిసెలు చేసుకునేట్లుగా ఆ ప్రజలను ప్రేరేపిస్తారు.

3. కొందరు రాజకీయ నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం నిలవ నీడ లేని ప్రజలను చేరదీస్తారు.

4. అంతేకాకుండా, వాటిని క్రమబద్ధం చేయిస్తామని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని వాగ్దానాలు చేస్తారు.

5. చట్టాలను అమలుచేసే ఏజెన్సీల నుంచి ఆ గుడిసెలకు రక్షణ కల్పిస్తామని హామీ ఇస్తారు.

i) 3, 4, 5, 1, 2 ii) 3, 5, 4, 2, 1
iii) 2, 5, 4, 3, 1 iv) 3, 2, 5, 4, 1

71. 1. ఈ బంద్‌ల వల్ల రోజువారీ కూలీ చేసుకునేవారి దయనీయమైర పరిస్థితి ఎంతలా దిగజారుతుందో ఈ పార్టీలకు పట్టదు.

2. చిన్న చిన్న రాజకీయ పార్టీలూ మొత్తం సమాజాన్ని తనవైపు తిప్పుకోవడానికి ప్రయత్నిస్తాయి.

3. అలాంటివారు ఆకలితో అలమటిస్తారనే విషయాన్ని ఆ పార్టీలు విస్మరిస్తాయి.

4. అత్యల్పమయిన సాకుతో ఈ పార్టీలు బంద్‌లకు పిలుపునిస్తాయి.

5. ఇలాంటి చర్యలవల్ల సమాజంలో ఆర్థిక జీవనం స్తంభించి పోతుంది.

i) 2, 4, 1, 3, 5 ii) 3, 4, 1, 5, 2
iii) 2, 1, 4, 5, 3 iv) 4, 5, 3, 2, 1

72. 1. వారు ప్రజాసేవకూ దేశసేవకూ అంకితం కావాలి.

2. మన రాజకీయ నాయకులు, తమ పద్ధతులను మార్చుకోవలసి ఉంటుంది.

3. ప్రస్తుతం వారనుసరిస్తున్న ఓట్ బ్యాంకుల నిర్మాణ విధానం దేశ ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు లాంటిది.

4. ఇలా అంకితం కానట్లయితే వారిని దారి తప్పించాల్సి ఉంటుంది.

5. ఈ అత్యవసర పరిస్థితిని ప్రజలు ఎంతోకాలం సహించరనే విషయం వారికి తెలిసేటట్లు చేయాలి.

i) 2, 1, 3, 5, 4 ii) 5, 4, 3, 2, 1
iii) 2, 1, 3, 4, 5 iv) 2, 1, 4, 3, 5

73. 1. రాష్ట్రప్రభుత్వ పాలన అంతా ఆయన పేరు మీదుగానే జరుగుతుంది.

2. తాను ఏర్పాటు చేసిన మంత్రి మండలి సలహామేరకే ఆయన బాధ్యతలను నిర్వర్తిస్తారు.

3. రాష్ట్రానికి గవర్నర్, రాజ్యాంగ బద్దమయిన అధిపతి

4. అయితే వాస్తవానికి గవర్నర్ నామమాత్రపు అధిపతిగానే ఉంటాడు.

5. ఈ మంత్రిమండలికి ముఖ్యమంత్రి నాయకత్వం వహిస్తాడు.

i) 4, 3, 2, 1, 5 ii) 3, 4, 1, 5,2
iii) 3, 2, 5, 4, 1 iv) 3, 1, 4, 2, 5

74. 1. ఏ ప్రాణులకు ఏ విధమయిన ఆహారం అవసరమనే విషయానికి సంబంధించి పరిశోధనలు జరుగుతూ ఉన్నాయి.

2. అన్ని ప్రాణులకు ఆహారం అవసరం

3. మానవుడి ఆహారంలో పిండి పదార్థాలు, మాంసకృత్తులూ, కొవ్వుపదార్థాలూ, విటమిన్‌లూ అత్యంతావశ్యాకాలని తేలింది.

4. అయితే ఈ నాలుగింటిలో మానవుడి పెరుగుదలకు విటమినులే ముఖ్యకారణాలని ప్రయోగాలు నిరూపించాయి.

5. మానవుడు తీసుకునే ఆహారాన్ని గురించి క్షుణ్ణంగా పరిశీలించడమైంది.

i) 2, 1, 3, 5, 4 ii) 5, 4, 3, 2, 1
iii) 2, 1, 3, 4, 5 iv) 2, 1, 4, 3, 5

75. 1. వీటిలో బెనారస్‌లోని సెంట్రల్ హిందూ కళాశాల అత్యంత ప్రసిద్ధికెక్కింది.

2. ఈవిడ కృషి ఫలితంగా అనేక పాఠశాలలూ, కళాశాలలూ, నెలకొన్నాయి.

3. ఇది త్వరలోనే అంతర్జాతీయ దివ్యజ్ఞాన సమాజ కేంద్రంగా రూపుదిద్దుకుంది

4. ఈమె అడయార్ దగ్గర దివ్యజ్ఞాన సమాజ శాఖను ప్రారంభించారు

5. ఐర్లాండుకు చెందిన అనిబీసెంట్ 1893లో భారతదేశానికి వచ్చారు.

i) 5, 4, 3, 2, 1 ii) 1, 2, 3, 4, 5
iii) 3, 4, 5, 1, 2 iv) 2, 1, 3, 4, 5

76. 1. ఈయన ఐ.సి.ఎస్ పరీక్షలో ఉత్తీర్ణులైనా కొన్ని రోజులు ఉద్యోగిగా పనిచేశాడు

2. 1938లో ఈయన హరిపూర్‌లో జరిగిన జాతీయ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షత వహించారు

3. భారతీయుల అత్యంత ప్రేమాభిమానాలతో, నేతాజీ, అని పిలుచుకునే సుభాష్ చంద్రబోస్ జన్మతః దేశభక్తుడు

4. 1920లో గాంధీజీ సహాయ నిరాకరణోద్యమానికి స్పందించి, ఉద్యోగానికి రాజీనామా చేసి స్వాతంత్ర్యోద్యమంలోకి దూకాడు.

5. చివరికి కాంగ్రెస్ కార్యకలాపాలతో విసిగిపోయిన సుభాష్ ఫార్వర్డ్ బ్లాక్ స్థాపించాడు.

i) 4, 3, 2, 5, 1 ii) 3, 4, 1, 5, 2 iii) 4, 2, 3, 1, 5 iv) 3, 1, 4, 2, 5

77. 1.లౌకికవాదమంటే ప్రత్యేక మతమూ కాదు, మతాల వ్యతిరేకత కాదు.

2. ఎందుకంటే భారతదేశంలో అనేక మతాల ప్రజలు జీవిస్తున్నారు

3.లౌకికవాదమంటే మత వ్యతిరేక సిద్ధాంతమనే పాశ్చాత్యుల దృక్పథం భారతదేశానికి వర్తించదు

4. ఇలాంటి లౌకికవాదం లేకపోతే మానవ జాతికి భవిష్యత్తే లేదు.

i) 4, 3, 5, 1, 2 ii) 4, 2, 1, 3, 5
iii) 4, 5, 2, 1, 3 iv) 5, 4, 3, 1, 2

78. 1. ప్రజాస్వామ్య విలువలను పెంచి, పటిష్టం చేయడంలో విద్య ప్రముఖపాత్ర వహించాలి.

2. కొంతమంది యవతీ యువకులు సనాతన వైఖరిని చూసే మాతృభూమి మీదే యుద్ధం ప్రకటిస్తున్నారు.

3. దురదృష్టవశాత్తు మన విద్యా వ్యవస్థ తన వంతు పాత్రను సక్రమంగా నిర్వర్తించడం లేదు

4. మన విద్యా విధానం, ప్రజాస్వామ్య సిద్ధాంతాలు పట్ల వీరి మనస్సులను ప్రభావితం చేయలేక పోవడమే దీనికి కారణం

5. గత నాలుగు దశాబ్దాలుగా దేశం, వివిధ రంగాలలో అపూర్వమైన ప్రగతిని సాధించినప్పటికీ మన విద్యారంగం మాత్రం నిజమైన సెక్యులర్ తరాన్ని తయారు చేయడంలో విఫలమైందనే చెప్పాలి.

i) 5, 3, 1, 2, 4 ii) 1, 3, 5, 2, 4
iii) 1, 3, 4, 2, 5 iv) 1, 5, 3, 4, 2

79. 1. ఏమయినా 18 సంవత్సరాల వయస్సు వచ్చేసరికి పిల్లలందరిలోనూ తాము పెద్దవారమయిపోతున్నామన్న స్పృహ ఏర్పడుతుంది.

2. పద్నాలుగు సంవత్సరాల వయస్సు దాటిన దగ్గర నుంచి పిల్లల్లో స్వతంత్ర ధోరణులు ప్రారంభమవుతాయి.

3. ఈ సంధి సమయంలోనే పిల్లలకూ పెద్దవారికి మధ్య అభిప్రాయ బేధాలు ఏర్పడుతూ ఉంటాయి

4. ఆడపిల్లలలో ఈ ధోరణి మరికాస్త ఆలస్యంగా ప్రారంభం కావచ్చు.

5. అప్పటి నుంచీ స్వంతంగా ఆలోచించడం ప్రారంభిస్తారు.

i) 1, 4, 3, 5, 2 ii) 3, 4, 5, 1, 2
iii) 2, 4, 1, 5, 3 iv) 5, 3, 4, 2, 1

80. 1. ఆయువు క్షీణిస్తుందని తెలిసినా ఆ వ్యసనాన్ని వదులుకోలేము.

2. యువకులు సైతం మనశ్శాంతి, విశ్రాంతి అంటూ ధూమపానానికి బానిసలవుతున్నారు.

3. ఇలాంటి వ్యసనాలలో ధూమపానం ఒకటి.

4. ఏదో ఒక వ్యసనం ఎప్పుడూ మనిషిని పీడిస్తూనే ఉంటుంది.

5. నిజానికి పొగాకు మనిషి ఆలోచనా శక్తిని క్షీణింపజేస్తుంది. అయినా దాన్నుంచి మనిషి తప్పించుకోలేక పోతున్నాడు.

i) 4, 3, 2, 1, 5 ii) 4, 1, 3, 2, 5

iii) 1, 3, 4, 5, 2 iv) 1, 2, 4, 1, 3

సూచన : 81 నుంచి 100 వరకు ఉన్న ప్రశ్నలను జాగ్రత్తగా గమనించి మీ సమాధానాలని గుర్తించండి?

81. ? × 30 = 12 1/2 % of 90 = ?

1) 3/8 2) 3/16 3) 3/32 4) 3/4

82. 794.51 – ? = 750.32

1) 1554.83 2) 1444.83

3) 44.29 4) 44.19

83. $\frac{9-\times5+4}{3\div7\times4-3}=?$

1) 1554.83 2) 1444.83

3) 44.29 4) 44.19

84. 1/2+ 3/4 + 5/8 = ?

1) 3/4 2) 5/16 3) 11/12 4) 2 1/2

85. 150 % of 72 = ?

1) 48 2) 480 3) 1080 4) 108

86. 986 1200 +? = 3500

1) 1304 2) 3614 3) 1314 4) 1414

87. $3\frac{3}{5}\times1.25=?$

1) 2/9 2) 4.5 3) 5 1/5 4) 5.4

88. $60\frac{2}{3}\%\text{of}\,87=?$

1) 1305 2) 58 3) 13050 4) 5800

89. 0.19 × 0.19 = ?

1) 0.361 2) 0.0361 3) 0.00361 4) 0.000361

90. $\frac{4\times5-3\times2}{5\times4-2\times3}=?$

1) 0 2) 1 3) 8/15 4) 17/27

91. పాఠశాలలోని విద్యార్థుల్లో 5/9 మంది బాలురు. మిగిలిన వారు బాలికలు. బాలికల సంఖ్య 224 అయితే బాలుర సంఖ్య ?

1) 25 2) 35 3) 45 4) 65

92. ఒకడు ఓ తోటలో ఎన్ని వరుసలు ఉన్నాయో వరుసకు అన్ని చెటచొప్పున నాటాడు. మొత్తం చెట్లు 4225 అయితే వరసల సంఖ్య?

1) 25 2) 35 3) 45 4) 65

93. 7 సంఖ్యల సరాసరి 40 అందులో 3 సంఖ్యల సరాసరి 28 అయిన మిగిలిన సంఖ్యల సరాసరి ఎంత?

1) 49 2) 47 3) 47 4) 50

94. ఒక వస్తువు కొన్న ఖరీదు ₹ 105. 20 శాతం లాభానికి అమ్మితే, అమ్మిన ధర?

1) ₹ 125 2) ₹ 115 3) ₹ 145 4) ₹ 126

95. ఓ వ్యక్తి ఓ పనిని 5 రోజుల్లో చేయగలడు. అదే పనినే 4 రోజులలో మరో వ్యక్తి చేయగలడు. వారిద్దరు కలిసి పనిచేస్తే ఆ పని చేయడానికి పట్టే కాలం?

1) 1/9 2) 20/9 3) 9/ 20 4) 1/9

96. గంటకు 90 కి.మీ వేగంతో ప్రయాణం చేసే రైలు ఓ టెలిగ్రాఫ్ స్తంభాన్ని 4 సెకనుల కాలంలో దాటితే ఆ రైలు పొడవు?

1) 100 మీ 2) 200 మీ 3) 160 మీ 4) 240 మీ

97. ఓ పంపు ఒక తొట్టిని 60 ని॥లలో నింపగలదు. వేరొక పంపు అదే తొట్టిని 50 ని॥లలో ఖాళీ చేయగలదు. రెండు పంపులను ఒకసారి తెరిస్తే ఆ తొట్టి ఎంత కాలంలో ఖాళీ అవుతుంది.

1) 10 ని 2) 25 ని 3) 60 ని 4) 5 గం

98. ₹ 100 పై 6 శాతం వడ్డీ చొప్పున ఒక సంవత్సర కాలానికి అయ్యే చక్రవడ్డీ, బారువడ్డీల బేధం ?

1) ₹ 0 2) ₹ 6 3) ₹ 4 4) ₹ 10

99. త్రిభుజం భూమి 16 సెం.మీ, ఎత్తు 12 సెం.మీ. అయితే దాని వైశాల్యం ?

1) 192 సెం,మీ 2) 96 చ.సెం 3) 48 చ.సెం. 4) 72 చ.సెం

100. రెండు గోళాల వ్యాసార్ధాల నిష్పత్తి 1 : 2. అయితే వాటి ఘనపరిమాణాల నిష్పత్తి ?

1) 1 : 4 2) 1 : 8 3) 8 : 1 4) 1 : 2